imma™

# Eenadu

## Mytas prperties Rs-600cr Investment

**Date: 06-02-2008 | Edition: Bangalore | Page: 9 | Source: Bureau | Clip size (cm): W: 10 H: 4**



### మైటాస్ ప్రాపర్టీస్‌కు రూ.600 కోట్ల నిధులు

హైదరాబాద్, న్యూస్‌టుడే: మైటాస్ ప్రాపర్టీస్‌కు చెందిన రియల్ ఎస్టేట్ ప్రాజెక్టుల్లో, దేశంలోని అతి పెద్ద రియల్ ఎస్టేట్ ఫండ్‌లలో ఒకటైన ఇన్ఫినిటీ ఇండియా ఇన్వెస్ట్‌మెంట్ మేనేజ్‌మెంట్ రూ.600 కోట్లు పెట్టుబడిగా పెట్టింది. ఈ నిధులను హైదరాబాద్‌లోని 'మైటాస్ హిల్ కౌంటీ' రెండో దశ నిర్మాణాలకు కేటాయించనున్నట్లు మైటాస్ ప్రాపర్టీస్ వెల్లడించింది. రెండో దశలో 90 లక్షల చదరపు అడుగుల నిర్మాణ స్థలం ఉండే ఐటీ ఎస్ఈజడ్, 2.80 కోట్ల చదరపు అడుగుల నివాస స్థలాన్ని సిద్ధం చేస్తున్నట్లు తెలియజేసింది. హైదరాబాద్, చెన్నై, బెంగళూరు, నాగపూర్, విజయవాడ, విశాఖపట్టణం, కోచి తదితర పట్టణాల్లో నిర్మాణానికి అవసరమైన స్థలం కొనుగోలుకు కూడా ఈ సొమ్మును వెచ్చించనున్నట్లు పేర్కొంది.